# శ్రుతిచేసిన వీణ

తనను మభ్యపెట్టి ఈ పెళ్లిచేశారు అనే భావం కలుక్కుమంటూనే ఉంది. అది మర్చిపోదామని మధు వృథాప్రయత్నం. అందుకేనేమో 'రాసిపెట్టిఉంటే అవకేం చేస్తుంది' అంటూ ఉంటారు అంతే అయిపోయింది. మొదటే తెలుసుంటే చేసుకునేవాడా?

అమ్మదగ్గర చేరింది ఒకనాడు. చేరి అడిగింది నెమ్మదిగా నెమ్మదిగానే అడిగింది అప్పటి మధును మాట్లాడించేందుకు తండ్రి కూడ సమయంకోసం వేచిఉండవలసిందే. ఎవరితోను మాట్లాడేవాడుకాదు ఎప్పుడూ పుస్తకం చేతులో లేకుండా మధు దర్శనం అయ్యేదికాదు మామూలుమాటలు అతనికి ఊకదంపుగా కనపడేవి. వేదాంత గ్రంథాల్లోని భావాల్లో విహరించే మధుకు ఇవి రుచించేవి కావు

మధు తండ్రి మంచివాడు అంతే మాట ఏదో ఒకటి మంచిది అనగలడే కాని సమర్థించుకోలేడు.

"అబ్బాయి ఇలా చెయ్యడం మంచిదిరా!" అనేవాడు తన అనుభవంతో ఆచి తూచి.

"అహా, అల్లాగా అండి' అని ఊరుకుని తను పుస్తకంలో అక్షరం అయిపోయేవాడు. ఉలకడు పలకడు

తండ్రి అతని సమాధానం కోసం ఎదురు చూచేవాడు. కొడుకుని కూర్చునేవాడు సమాధానం లేదు రెండుమూడు మార్లు అడగలేకపోయేవాడు. అడిగితే మధు ఆలోచనకు అంతరాయం కలుగుతుందేమో.

విశ్వతత్వాలను అన్వేషిస్తున్న వ్యక్తి తన కొడుకు అతని విజ్ఞానం అంతులేనిది తెలివి అనన్యము మాటాడక ఊరుకునే వారు మధు ఆలోచనలముందు ఈ పెళ్ళిని గురించిన ఆలోచన క్షుద్రమయినదేమో!

అతన్ని మళ్ళీ పలకరించేందుకు మనసు ఒప్పేదికాదు.

తల్లి జేరవి మెల్లగా...

"నాయనా..."

"ఊఁ .." అంతే సమాధానం.

మరోక మాటకోసం వేచిఉండేది.

"నాయనా పెద్దవాళ్ళం అవుతున్నాం. నువ్వు ఒక ఇంటివాడవుతే కొంచెం ముద్దూ ముచ్చటా..."

పూర్తవకముందే అందుకుని...

"అహాఁ .." అనేవాడు.

అమ్మ నోటికి తాళం

ఆమె ఇంకా ఏదో చెప్పదాం అనుకునేది.

ధైర్యం చాలేదికాదు ఆ తల్లికి...

ఆవిడ అక్కడె ఉండగానే మధు పుస్తకం మూసేవాడు.

తల్లి తొందరగా మాట అందుకోబోయేది.

మధు కుర్చీలో వాలి కళ్లు మూసేవాడు.

అరమూసిన మధు కళ్లు ఎక్కడో. విహరించే మధు

అతన్ని ఈ లోకంలోకి దింపలేకపోయేది తల్లి.

చదువయి ఇంటికివచ్చాడు. మధు ఏమాలోచిస్తున్నాడో ఎవరికీ తెలియదు.

అతనిలో ఏమి మార్పులు వస్తున్నాయో.

శరీరానికి కావలసిన అవసరాలు అతనికి పట్టవా?

తండ్రికి భయం, ఆ అవసరాలు లోకం తెలియని మధును ఎక్కడికేన్నా లాగేస్తాయని.

మధు తండ్రి చెప్పాడు అతని తల్లితో.

"నువ్వు వెళ్లి చెప్పిచూడు" అని.

ఎదలోపల ఏదో బాధ రేగింది. అది ఆమెకు తెలియదు. అది కోడలు కావాలన్న తహ తహ కాదు. అది మాత్రం ఆమెకు తెలుసు

ఇలా తయారయే మధు బ్రహ్మచారిగా ఉండిపోతాడా?

ఈ లోకం, ఈ ధ్యాసే లేదే—

ఏమిటి కొడుకు ఆలోచన?

తమను ముసలితనంలో చూసే వాడే ఉండడా?

బాధంతా గూడు కట్టుకుని ఉంది

నాయనా, పెళ్ళిచేసువాలిరా' అంది.

'ఆఁ' అని ఉలికి పడ్డట్టు చూశాడు.

తల్లి కంటనీరు పెట్టుకుంది

చూశాడు మధు ఒళ్లు ఝల్లుమంది. ప్రాణం చివుక్కుమంది తల్లి ఎందుకూ కంట నీరు పెట్టింది?

ఆమె బాధకు తనే కారణభూతుడా?

"ఏమమ్మా" అని మాత్రం అనగలిగాడు.

ఆమె చెప్పలేదు అతనికి అర్థం కాదు. అతని మీమాంస అతనికి అమ్మ హృదయాన్ని అర్థం చేసుకోవడం నేర్పలేదు.

ఆ మూగ పోయిన హృదయాలు ఏవో చెప్పుకున్నాయి ఓదార్చుకున్నాయి ..

ఎన్నో ఏళ్ళ తర్వాత అమ్మ ఒళ్ళో తల దాచుకున్నాడు.

"నీయిష్టమమ్మా" అన్నాడు

* * *

మధు పెళ్ళయింది

పిల్లను చూపించే చేశారు.

కట్నం కానుకలు యిత్యాదుల అవసరం తండ్రీ కొడుకల కిద్దరికీ లేదు.

అయిపోయింది పెళ్లి.

అవకముందే విడిదిలో విడిసినప్పుడు తెలిసింది పెళ్ళికూతురు మూగదని. మగ పెళ్ళి

**తను మాటలు రాక మూగ. ఆయన వచ్చీ మూగ. మౌనంగా ఉండే ఆయన ఏమి ఆలోచిస్తూ ఉంటారు? తన హృదయాన్ని ఆయన చదవ ప్రయత్నించే రోజు ఎప్పటికి వస్తుందో?**

వారి తరఫు లోకవ్యవహారం తెలిసిన పెద్దలు 'ఇంత అన్యాయమా'—అన్నారు. 'తిరిగి వెళ్దాం పదండి' అన్నారు.

మధు తల్లిదండ్రులు మాట్లాడే పరిస్థితుల్లో లేరు.

ఆడవాళ్లు ఆయత్త మవుతున్నారు తిరుగు ప్రయాణానికి.

"మూగి అయినా చేసుకుంటాను" అన్నాడు మధు.

ఆశ్చర్యపోయారు అంతా.

అయింది పెళ్ళి.

* * * *

మధు భార్య మూగది. అతను ఆలోచించుకుంటున్నా, చదువుకుంటున్నా ప్రక్కన అల్లా నుంచు నేది.

'కూర్చో' అనే వాడు. కూర్చు నేది. మళ్లీ ఏదో చదువుకుంటూ ఉండేవాడు.

"అమ్మా, శారదా! ఇల్లా చూడమ్మా, అబ్బాయికి యిది ఇయ్యి" అని పానీయం పంపించేది అత్తగారు.

అల్లాపట్టుకుని నుంచు నేది.

తీసుకుని మళ్లీ తన పనిలో మునిగిపోయే వాడు.

తనను మధ్య పెట్టి ఈ పెళ్లి చేశారు.

కరేలు మంది.

తనకు ఏమి లోటు ఉంది. శారదనురాసి పడేశాడు విధి. అనుభవించి తీరాలి.

నిత్యమోహనంగా ఉండే మధు ముఖం మీద మబ్బురేఖల్లా అలము కుంటున్నాయి కనపడీ కనపడని అసంతృప్తి ఛాయలు.

ఆమెవంక చూసేవాడు కాదు.

ఆమెను ఏమీ అనేవాడు కాదు.

ఏమైనా అనడం మధు స్వభావం కాదు.

"లోపలకు వెళ్లి పడుకో శారదా" అన్నాడు ఒకరాత్రి తల ఎత్తకుండా తను వ్రాసుకుంటూ.

మాటలు రావుగా. ఊ అనడం రాదు. ఆ అనడం రాదు. తను ఏం బాధ పడ్తున్నా అనుభవించాలి. అ సేందుకు నోరులేదు. చెప్పుకుందుకు నోరులేదు.

వెళ్లి పడుకునే ఉంటుంది.

శారద నుంచుని ఉంది. ఆయన అన్న మాటలు తనకు తెలుస్తాయి. తెలిశాయని చెప్పలేదు. తనకు ఈ పెళ్ళి అయిందని తను సంతోషంతో ఎగిరి గంతెయ్యలేదు. తన భాషలో ఏదో అనుకుంది. తల్లిదండ్రులకు అర్థం అయేలా వ్రాసి చెప్పింది: 'పెళ్లి చెయ్యొద్దు - ఇక్కడే ఉణ్నివ్వండి' అని. శారదకు తెలుసు తనను చేసుకోబోయే మగడు తను మూగ అని తెలిసి చేసుకోడం లేదని. తెలియక చేసుకున్న వ్యక్తి ఎంత బాధపడ్తాడు! ఎంత బాధపెడ్తాడు! అసలు శారదకు నమ్మకం లేదు తన మెడలో తాళి కట్టబడేవరకూ. తన పెళ్ళి చెడిపోవాలని వేయి దేముళ్ళకు మొక్కుకుంది. ఏ దేముడూ మొర ఆలకించలేదు.

అయిపోయింది పెళ్ళి.

శారద పెళ్ళి వద్దంది. తనకూ వయసు వచ్చింది. వయసులో వచ్చే కోర్కెలు తనలోను తారాడకపోలేదు. తనకు సాంసారిక సుఖం అందరాని ఫలం అనుకుంది. పెడదారి పట్టకుండా గ్రంథపఠనం ఆలంబనం చేసుకుంది. అదే తనని దరిజేరుస్తుందని ఆశపడింది.

అనుకోకుండా సాంసారిక జీవితం ఎదురయింది. ఒక వ్యక్తి భర్త అయాడు. అతని పట్టువల్లనే ఈ పెళ్ళి జరిగిందని, మూగ అని తెలిసుండీ చేసుకున్నాడని తెలిసి బ్రహ్మానందపడింది.

అదంతా ఆవిరయిపోయేందుకు అట్టే కాలం పట్టలేదు.

ఏదో తాళికట్టడంతో తన పని అయిపోయిందని ఎంచేవాడు తన భర్త అయాడు.

కాదు ఈయన ఎవరో మహానుభావుడు. కారణ జన్ముడు. ఈ విషయాలు ఈయనకు ఎక్కువ అనుకుంది.

తనలో కోర్కెలు రేగినప్పుడు చివుక్కుమనిపిస్తుంది.

ఒకొప్పుడు ఒక మహానుభావునికి సేవ చేసేందుకు పుట్టాననుకు నేది.

ఎందుకో ప్రక్కకు చూశాడు మధు. శారద అల్లాగే నుంచుని ఉంది తనవంక చూస్తూ, తను పడుకోమని చెప్పాడుగా, వెళ్ళదేం?

మళ్ళీ తన ధోరణిలో పడ్డాడు.

తను మాటలురాక మూగ. ఆయన వచ్చీ మూగ. మౌనంగా ఉండే ఆయన ఏమి ఆలోచిస్తూ ఉంటారు? తన ఊహకు అందడంలేదు. తనను పడుకోమని చెప్పారు. తను వెళ్ళలేదు. తలెత్తి చూశారు. అయినా ఇంకేమీ మాట్లాడరేం? మళ్లీ ఆ మాటయినా రెట్టించరేం?

ఆయన బల్లమీద అవీ యివీ వస్తువులు ఉన్నాయి. బీరువాలో పుస్తకాలు ఉన్నాయి. ఆ పుస్తకాలు అతనితో మాట్లాడవు. తనూ ఒక అచేతనమయిన పుస్తకంలాంటిదేనా అతని భావంలో. ఆయన పుస్తకాల్ని విప్పిచూస్తారు-అర్థం చేసుకుంటారు.

తన హృదయాన్ని ఆయన చదవ ప్రయత్నించే రోజు ఎప్పటికి వస్తుందో?

తమాషాగా వాలి ఉన్నాయి ఆయన కన్నులు. ఏవేవో మార్పులు వస్తున్నాయి ఆయన ముఖంలో.

ఎంత అందంగా ఉంటారు ఆయన.

"తనను దగ్గరకు తీసుకుని"

సిగ్గుపడింది.

తనతో ఆయన తీయగా కబుర్లు చెప్పాలి.

చెప్తే - తను మారు మాటాడలేను. ఆయనేం మాట్లాడి ఆనందిస్తారు పలక నేరని తనతో.

అది ములుకులా తగిలింది.

ఆయన నిశ్చలంగా చదువుకుంటున్నారు.

మధు మళ్లీ తలెత్తి చూశాడు. శారద నుంచుని ఉంది. ఆమె కన్నుల వంక చూశాడు. అటు తిప్పుకుంది చూచి. అందులో తళుకు ఉంది. తీపి ఉంది.

సిగ్గుపడింది, తను ఆయన వంక తదేక

ప్రధానిగా ఉండే రోజుల్లో చర్చిల్, కార్యాలయం వరండాలో నడచిపోతూ ఉంటే, ఆంథోని ఈడెన్ అంతరంగిక కార్యదర్శి ఎదురుపడ్డాడు. అతని చేతిలో ట్రే, దాన్నిండా కాగితాలూ ఉన్నాయి.

"వీటిలో నేను చూడవలసిన వేమైనా ఉన్నాయా" అన్నాడు ప్రధాని.

"లేవండి...లేవనుకుంటా"

"అయితే చూడకూడనివి ఏమన్నా ఉన్నాయా?" అన్నారు చర్చిల్ కొంటెగా, కదలకుండా.

అధైర్య పడవద్దు
శాస్త్రీయమైన, నిజమైన SEX—ADVICE పొందవచ్చును. మీకు ఉందుకొన్న లక్షణములు వ్రాయుచూ, యింకా వివరాలకు కవరు పంపేది.
డాక్టరు రత్నం సన్స్,
(Estd 1904)
మలకపేట బిల్డింగ్సు-హైద్రాబాద్-2.
(దక్కన్)

# ★ శ్రుతి చేసిన వీణ ★

దీక్షతో చూస్తూంటే ఆయన చూసేకారని.

"పోనీ యిల్లా కూర్చో శారదా"

కూర్చోలేదు శారద.

మధుకు అర్థం కాలేదు శారదభావం. ఆమె కూర్చోమన్నా ఎందుకు కూర్చోదు. చెప్పడం చాతికాదు.

తనకు వ్రాసి ఉంది ఇటువంటి సహధర్మచారిణి.

మధ్యపెట్టి కట్టారు శారదని తనకు.

తను వద్దంటే పెళ్ళి ఆగిపోయేదిగా.

కాని తను వద్దనలేదు.

పాపం మూగటు! ఎవరు చేసుకుంటారు?

అందర్నీ ఆనందింప చేయటం,

తను ఆనందంగా ఉండడం,

మధు ఆదర్శం.

పాపం మూగ శారద అంతవరకూ వచ్చిన పెళ్లి ఆగిపోతే ఎంత బాధపడుతుంది.

ఊహా ప్రపంచంలో విహరించే మధు శారదను సుఖపెట్టగలనను కున్నాడు. కాని తను ఏం చేస్తున్నాడు?

ఆమె ఏమాలోచిస్తోంది? గంటల తరబడి నుంచున్నా శారద.

పాపం—

చెయ్యి పట్టుకుని ప్రక్క కుర్చీలో కూర్చోపెట్టాడు.

కూర్చుంది పుస్తకంలా...

'శారదా'—అన్నాడు మధు. ఉబికి వచ్చే జాలికి స్వరాన్ని కల్పించలేక.

కొంచెం దగ్గరకు తీసుకున్నాడు.

చూసింది శారద మధు వంకకు.

అందులో ఎన్నో స్ఫురణలు ఉన్నాయి

మధుకు ఏదో అర్థం అయింది.


మధు అల్లా రెప్ప వేయకుండా చూస్తూ కూర్చున్నాడు.

ఎన్నోమారులు శారదకళ్లు అతని దృష్టితో కలవబోయి చెదరి ప్రక్కకు తిరిగాయి.

శారద నెమ్మదిగా కలం తీసుకుని వ్రాసింది:

"మీరు చదువుకోండి—యిల్లా చూస్తూ కూర్చుంటా"నని.

ఆమె చూపుల్లో భావం అది కాదు. ఆ మాత్రం తెలుసు మధుకు.

## నారసింహ లేహ్యము

బంగారుతో చేరినది. మేహము నిశ్శక్తి, విస్మృతి మొదలగువాటిని హరించి బలమును రక్తవృద్ధిని కలిగించును. 20తు. డబ్బీ రూ3-4. పోస్టేజి అ15. ఏ.సి.ఏ. అండ్ కో, "ఆయుర్వేదసమాజం" పెరిదేపి, నెల్లూరుజిల్లా.


మళ్ళీ చదువుకుంటున్నాడు.

శారద మూగది. స్వయం కృతాపరాధం. తనకు ఆమె అంటే జాలి. అంతే యింకేమీ లేదు.

ఆమెను చూస్తే తనలో కోర్కెలు రేగవు. ఆమె ఒక అందమయిన శిల్పము. శిల్పము తన దగ్గరకు రావడంలో తను మోసగింప బడ్డాడనే భావం అప్రశ్రుతిలా ఆనందానుభవాన్ని చెడగొట్టింది.

*    *    *

తలమీద ఒక మొట్టికాయ పడింది.

ఎవరది!

ఇంట్లో ఎవరూ లేరు, అంత చనువు తీసుకో గలవాళ్లు.

మల్లిక!

ఎన్నాళ్లకు చూశాడు.

"ఏమిటి మధూ! తెగ రాసేస్తున్నావు. రాయడం మంచిదేనుకో ఒంటికి."

"మొన్నేగా ఉత్తరం వ్రాశావు—అందులో మాటమాత్రం వ్రాస్తేనేం వస్తున్నట్టు..."

"ఏం పెద్దసన్మానం చేసేవాడవా?"

"కాదు కొంచెం ఉత్సాహాలకీ, ఉల్కలకీ సిద్ధం అయేవాణ్ని"...

"ఇప్పుడుమాత్రం పోయిందేం—సిద్ధం అవుతూ ఉండు......ఈలోపులో స్నానం ఇత్యాదులు ముగిస్తాను" వెనకకు తిరిగింది మల్లిక.

"ఏయ్ మల్లికా.. ఇల్లా తిరుగు. పెద్ద యిల్లంతా తెలిసున్నట్టు వెళ్తావేం?"

"అదే తెలుస్తుంది...ఇదేం మహారాజ మందిరమా..."

"మహారాజ మందిరం అని కాదు. ఇది బ్రాహ్మల యిల్లు."

"ఓస్ పెద్ద బ్రాహ్మడు బయల్దేరాడండీ..."

"ఆ జోల్లు వదిలేసి.. ఇంట్లో యిష్టంవచ్చినట్లు తిరుగు. కాని ఆ దక్షిణంవంక గదులలోకి మాత్రం వెళ్ళకు..."

"అక్కడ కాశీమజిలీ కథల్లోలా యే రాక్షసుడయినా రాకొమార్తెను దాచిఉంచాడా...దాన్ని నే విడిపించవలసి వస్తుందని దిగులా?..."

నవ్వొచ్చింది మధుకు ఆ అనేతీరు చూస్తే.

"రాకొమార్తె ఉంటే ఏంలాభం?...ఏ రాక్షసో రాకుమారుణ్ని దాచిందేమోనని."

"ఓస్ మామూలుగా మాట్లాడేస్తున్నారే? ఏమిటి 'విషయం చెప్పకుండా పదిపేజీల గ్రంథం ఉత్తరం అనే పేరుతో నాకెత్తిన రుద్దుతే, ఏదో వచ్చి పడింది ప్రమాదం అని

> బుద్ధుణ్ణి గూర్చి సంగ్రహంగా నీకు తెలిసినది వ్రాయమనగా ఒక విద్యార్థి వ్రాశాడు: "గౌతమ బుద్ధుడు ముప్పది యేండ్లు వచ్చువరకు భార్యాపుత్రులతో మామూలుగనే సంసారము చేసెను. ఆకస్మాత్తు మనశ్శాంతికొరకు ఇల్లు విడిచి వెడలిపోయెను."

పరుగెట్టుకు వచ్చాను..." అన్నది మల్లిక.

"నిజంగా అందుకోసం వచ్చావా మల్లికా?"

"ఉస్...అందుకే...అందుకే...మీ కు మల్లే అబద్ధాలు ఆడడం నాకలవాటుకాలా"

శారదవచ్చి చూచి క్రొత్తవ్యక్తిని చూచి వెళ్లిపోతోంది.

"శారదా...యిదుగో యిల్లారా...ఈమె నాకు చెల్లెలు.. నీకు వదిన అన్నమాట..."

మల్లిక శారదను దగ్గరకు తీసుకుంది.

"మొత్తానికి నే రాకుండా చేసేసుకున్నారు, సర్లెండి...ఇంక నేను మీతో మాట్లాడను మా వదినా నేనూ జత..."

"అట్నే ఆపేద్దాం అనుకున్నాం..."

"వాగుడుకాయకి మూగరాణి జతపడింది. నేను యిన్ని అన్నా—ఒక్కమాట ఆడితే ముత్యాలు రాలిపోతాయాతల్లీ..." అని శారదతో అంది.

విడిపించుకుని...శారద లోపలకు వెళ్లింది.

"వదినా..." మల్లిక పిలుపు

"శారద మూగది మల్లికా..."

ఆశ్చర్యపోయింది ఒక్కక్షణం తనని తను సంబాళించుకో లేకపోయింది.

"నిజంగానా మధూ..."

తనకు తెలిస్తే తను బాధపడ్తుందని తెలియజెయ్యలేదు ఈ విషయం. ఇదన్నమాట మధు బాధకు మూలం.

"నీకే తెలుస్తుంది...అమ్మా..."

అమ్మ వచ్చింది.

"అమ్మా...మల్లిక వదినగార్ని చూద్దాం అని పనికట్టుకునివచ్చింది. ఓ వారంరోజులు ఇక్కడ కట్టిపెటిఉంచే బాధ్యత నీది..."

అమ్మకు అది పర్వదినం. కొడుకు తనతో రెండుమాటలకంటె ఎక్కువ మాట్లాడడు.

"రాకరాక వచ్చింది. వెళ్ళనిస్తానేమిటి" అంటూ మల్లికవంక చూసింది

"కట్టిపెట్టే మాటవుతే రానేరాను. నా

ఇష్టంవచ్చినప్పుడు నన్ను రానివ్వాలి. నా యిష్టంవచ్చినప్పుడు పోనివ్వాలి...!

"చిత్రం" అన్నాడు మధు.

పక్కుమంది మల్లిక.

వెన్నెల నిండింది అందరి హృదయాల్లో.

ఆ నవ్వడంలో అర్థం తెలియలేదు అమ్మకి. కాని అందులో ఏదో ఉంది

మధును పలికించగల వ్యక్తి మల్లిక అనుకుంది తనలో తను.

* * *

'రాని మాటలకోసం బాధపడి ప్రయోజనం లేదు వదినా...'

జాలిగా చూసింది శారద.

ఇద్దరూ పడుకుని ఉన్నారు. అది రాత్రి సమయం.

మల్లిక శారదను బాగాదగ్గిరకు తీసుకుంది.

శారద మూగ హృదయంలో భావాలు మల్లికకు అర్థం అయాయి. ఆమె భావనలు అర్థం అయాయి

* * * *

"మధూ!"

తలెత్తి చూశాడు.

'పెద్ద రాత రాశారు లెండి...'

మల్లిక వచ్చింది శారదను తీసుకుని.

'ఇలా చూడండి; వదిన అంటోంది మా ఆయనకు చదువు తప్పితే మరో ప్రపంచం తెలియదని...చెప్పెయ్యనా?...'

శారదా, మల్లిక కూర్చున్నారు.

"ఇటు తిప్పుకోవయ్యా కుర్చీ - అతిథిని మర్యాద చెయ్యాలని కూడా తెలియదు—'

మధు కుర్చీ తిప్పుకున్నాడు.

"ఏమిటి రాస్తూంట?"

'నవల'

'అందులో నాయిక ఎవరు?'

'శారద'

శారదవంక చూచి నవ్వుతూ

'చూశావా వదినా నిన్ను సాహిత్యంలో ప్రతిష్ఠించి నీకు శాశ్వత కీర్తి సంపాదించి పెడుతున్నాడు. ఆ కీర్తి తిని తృప్తిపడు. నిన్నుఇల్లా దూరంగానే ఉంచుతూ ఉంటాడు!

మధుకు బాధ అనిపించింది.

'అదేమిటి మల్లికా? అల్లా మాట్లాడతావు. అల్లా మాట్లాడితే అంతా అర్థం చేసుకోలేరు—'

'అందరికోసం అన్నమాటకాదు. ఎవరిని ఉద్దేశించి అన్నానో వారికి అర్థం అయింది.

'మల్లికా...'

"ఇదుగో మధూ! వదిన ఏమంటోందో తెలుసా...' నన్ను నాయిక చెయ్యడం ఏమిటి? నవ్వుల పాలు చెయ్యదల్చుకున్నారా అని.'

మధు ఆలోచనలో పడ్డాడు. ప్రఫుల్లమయిన ముఖం మల్లిక సన్నిధిలో కూడా ముణుచుకు పోయింది.

"బాధ పెట్టాలని అనలేదు. ధర్మం గుర్తుచేశాను."

శారద లేచి వెళ్ళిపోయింది. మల్లిక అడ్డుపెట్టలేదు.

"క్షమించు మధూ, బాధ పెడ్తే..."

"కాదు మల్లికా. నేను అదే ఆలో

# కొండమల్లె

ఓ కుందసుందరీ! ఓ గంధసోదరీ!
నీహారధవళ దళీహార కంధరీ!
ఏ దేవభామినీ నృత్యమున సిగ జాఱి
వ్రాలితివో మా కొండవీటి పూదోటలో
ఓ కుందసుందరీ.

ఏ తెలుగు ముత్తైదు వుద్యాపనల తనియ
దయచేసినావో మా తావులకు తావుగా
ఓ కుందసుందరీ.

ఏ పాటకత్తె గళమెత్తి పాడిన పాట
వలపులై తీపులై ప్రసవించెనో జగతి
ఓ కుందసుందరీ.

ఏ రెడ్డి పెండ్లి ఊరేగింపు కనవచ్చి
మెచ్చి సుర లిచ్చారో విచ్చివిచ్చని నిన్ను
ఓ కుందసుందరీ.

మాడివో పొదరిండ్లు మసలివో సెలయేళ్లు
కటికి యెండల నడుమ కమ్మగా నవ్వేవు
ఓ కుందసుందరీ.

తొల్లి చలిపందిళ్ళ—చల్లమజ్జిగ లిచ్చి
వడపప్పు పంచితివో వడగొన్న పాంథులకు
ఓ కుందసుందరీ.

చేలలో గంధంబు పాలలో పరిమళము
నీదు సౌభాగ్యమై నిండారె నీ నోము
ఓ కుందసుందరీ.

రాణి వెన్నెలచాయ ఆణిముత్తెపు మిసిమి
నీ రూపు రేకలై తేరినవి యే తపమొ!
ఓ కుందసుందరీ! ఓ గంధసోదరీ!

రాయప్రోలు సుబ్బారావు

చిస్తున్నా. ఎల్లా ఆమెను సంతోష పెట్ట డమా అని ..!

"ఎల్లాగేమిటి?..."

సర్మ గర్వంగా నవ్వింది. అటువంటి నవ్వు మల్లిక ముఖంమీద చూడటం ఇదే మొదటిసారి

"కాని మల్లికా! ఆ మూగ అనే భావం నన్ను వదలపెట్లేదు. ఆమె దగ్గిర నేను ఆనం దంగా ఉండలేక పోతున్నాను. మరెల్లాగ చెప్పు ఆమెతో సర్దాగా ఉండడం..."

మల్లిక మాటాడ లేదు. వాలుగా చూచింది, అర్థం కానట్టు. తల ఆడించింది అర్థం కాలేదని, ఆ కళ్లే అడిగాయి మళ్ళీ చెప్పమని.

"సంతోష పెట్టాలనే అనుకుంటాను! ప్రయత్నిస్తాను—కాని నాలో ఉత్సాహం అణగిపోతుంది—'

ఒహో అలాగా అన్నట్టు చూసింది.

"ఆమెమీద నాకు జాలి తప్పతే—యిం కేమీ లేదు—'

అరే—అని. అని ఆశ్చర్య పోయినట్టు, జాలి పడ్డట్టు చూసింది.

"అంతే మల్లికా. అంతకంటె ఇంకేమీ లేదు. నువ్వు ఉంటే యిల్లా కబుర్లు చెప్తూ ఉంటానా—నాకు ఆమెతో మాట్లాడ బుద్ధి వెయ్యదు."

'నేను కూర్చుంటాను కబుర్లు చెప్తూ నా కదే పని' అన్నట్టు చూసింది.

"హాయిగా ఎప్పుడూ నవ్వదు. నవ్వటం రాదేమో!

ఎందుకు రాదూ అన్నట్టు చూసింది.

"ఏమో వచ్చినా—నన్ను చూస్తే నవ్వ బుద్ధి వెయ్యదేమో!'

నవ్వింది మల్లిక.

'ఏం?'

ఏం లేదు ఊరికేనే అన్నట్టు చూసింది.

'మాట్లాడితే అర్థం అయిందో లేదో తెలియదు, సమాధానం చెప్పలేదు...'

ఇప్పుడూ మరొకలా చూచింది.

శ్రీ కాఫ్
దగ్గు, ఉబ్బసములకు
దివ్యౌషధము
శ్రీవత్స కెమికల్స్ & డ్రగ్స్
లిమిటెడ్, మద్రాసు-30

మల్లిక మాట్లాడటల్లేదు, శారద లోనికి వెళ్ళిన దగ్గరనుంచీ. అయినా అర్థం అవు తూనే ఉంది.

"మధూ! నీ మాట్లాడడం మానేసి చాలా సేపయింది. అయినా మాట్లాడుతూనే ఉన్నావు. నేను యిచ్చే సమాధానం గ్రహి స్తూనే ఉన్నావు. నేమాట్లాడడం మానినట్టే తెలియదు నీకు. కళ్లల్లో ఒక భాష ఉంది మధూ! అది మనం మాటలలో చెప్పలేనివి ఎన్నో చెప్పగలవు. అటువంటప్పుడు మామూలు మాటలు శారద మాట్లాడలేక పోడం పెద్ద లోటా—"

అల్లాగా. అవును ఆకళ్లు మాట్లాడుతాయి.

"వదినా వదినా" అని పెద్దపెట్టున పిలుచు కుంటూ లోపలకు వెళ్ళింది, ఏదో మునిగి పోయినట్టు ఆవిడ వచ్చి తేల్చవలసినట్టు.

చెంపకు చారడేసి కళ్లు ఉన్న శారదను వెంటపెట్టుకుని వచ్చింది మల్లిక...

శారదని సరాసరి తీసుకుని వచ్చి మధుకు ఎదురుగా కూర్చోపెట్టింది. తను ప్రక్కగా యిద్దరూ కనపడేట్టు కూర్చుంది.

"వదినా! అన్నయ్య పెద్ద నటుడు తెలుసా?"

"ఆహా—అల్లాగా" అన్నట్టు చూసింది.

"అదొక్కటే కానని బాధపడ్తోంది మా వదిన!"

భార్య వంక ఓరగా చూశాడు.

వదిన సిగ్గుగా తలవంచుకుంది.

"ఏం వేషం వేశాడో కూడా చెప్ప య్యనా?"

వదిన చెప్పు అన్నట్టు చూసింది.

'చెప్పొద్దు అంటే మాత్రం మానావు కనకనా...కానియ్యి...'

ఏ వేషంవేసి ఉంటారు అనే ఆలోచనని స్ఫురింప జేశాయి శారద కళ్లు.

"అమ్మ దొంగా-ఏదో పెద్దఇష్టంలేనట్టు నటించి నాచేత చెప్పిద్దామని—నీ గొప్పని గానం చేసేందుకు వచ్చానా—నా కిదే పనా?..."

ఆ మాటల్లోని చమత్కారం చిరునవ్వు మొలిపించింది, ఇరువురి ముఖాల మీదా.

మల్లిక ఇంకొంచెం నవ్వింది.

శారద ముఖం రాగరంజితం అయింది.

మధుర హాసపూరితమయిన శారద అందం మధు హృదయంలో వెన్నెల నించింది.

'ఇదుగో చెప్పేస్తున్నా మధూ...'

మధువంకకు దొంగచాటుగా చూస్తున్న శారద దృక్కులు సిగ్గుపడి చటుక్కున మల్లిక వంకకు తిరిగాయి.

ఒక తత్త్వవేత్త చాలా కాలం ఆలోచించి ఆలోచించి ఒక సిద్ధాంతం కనిపెట్టాడు: "ప్రపంచంలో ఆనందం అనేది లేదు. అందుచేత అది లేకుం డానే ఆనందంగా ఉండడం మంచిది."

'అమ్మవు కదూ చెప్పకు. చెప్పవ్ కదూ...' అని బతిమాలుకున్నాడు.

మల్లిక "చెప్పితీరతానని" పట్టుపట్టింది.

మధు "చెప్తే...నీతో కావుకావు మాట ల్లేవు" అని బుంగ మూతిపెట్టి కృత్రిమ కోపాన్ని అభినయించాడు.

శారద మోము విరిసిన పద్మంలా నవ్వు కుంది.

ఆ హాసంలో అందం సుగంధంలా ఆగదని అలుముకుంది.

శారద వదిన కొంగు పట్టుకుని-'చెప్పకూ' అన్నట్టు చూసింది.

"చూశావా వదిన కూడా చెప్పమం టోంది"

శారద 'చూశావా—నేనల్లా అడిగాన టమ్మా' అన్నట్టు చూసింది. ఆ చూపు అడుగుతే మాత్రం ఆయనతో చెప్పేస్తావా అని కూడా అంది.

"మర్చిపోయాను..." అంటూ లేచింది మల్లిక. శారద కూడ లేచింది కూడ వెళ్లేం దుకు.

"మంచి పిల్లవే...నాకూడా ఎందు కమ్మా...మా అన్నయమ్మాయ్ నీకు తోడి కత్తె నేను కాదు..."

అంటూ దాటింది.

మధుకు తెలుసు మల్లిక ఏం మర్చి పోయిందో.

శారద గుమ్మం దాటే లోపులో కొంగు పట్టుకున్నాడు మధు.

శారద సిగ్గుపడింది. ★

ప్రసిద్ధమైన నంజన్‌గూడు పండ్లపొడి వారి
అగత్యమైన కుటుంబ ఔషధములు
కాస్మస్ కస్తూరి మాత్రలు...సీసా 0-6-0
కర్జన్ గోరోజన మాత్రలు.. - 0-8-0
బాలక్స్ విరేచనమగుటకు మాత్రలు.. - 0-6-0
మా మందుల పూర్తి జాబితాకు వ్రాయుడు
యునైటెడ్ కన్సర్న్, బందరు వీధి, మద్రాసు-1. విజయవాడ.